

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 6 నవంబర్ 2025 12 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి




# రాజన్న క్షేత్రంలో కార్తీక పౌర్ణమి శోభ

- ఆలయంలో భక్తుల రద్దీ
- రాజన్నకు, భీమన్నకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- దీపాలు వెలిగించి భక్తుల ప్రత్యేక పూజలు

2లో

సూర్య, వేములవాడ







ప్రకృతి వైపరీత్యాల

# భారం రైతుల పైనే..

- ఫసల్ బీమా పునరుద్ధరణ పై తాత్సారం



**సూర్య, శంకరపట్నం**

మండల పరిధిలోని పలు రెవెన్యూ గ్రామాల్లో ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుంభవృష్టి, వడగండ్ల వానలతో పంటలు దెబ్బతిన్నా, రైతులకు భరోసా కలిగించే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బీవై) నాలుగేళ్లుగా నిలిచిపోయిన కారణంగా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2016లో కేంద్ర ప్రభుత్వం రైతులను పంట నష్టాల నుంచి రక్షించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించింది. ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేసినా, 2020లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దానిని నిలిపి వేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రైతులు బీమా రక్షణ లేకుండా ప్రకృతి ప్రహారాలను భరిస్తున్నారు. ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంటల బీమా పథక పునరుద్ధరణకు (మిగతా 2లో)

వైద్యుల కొరత...

# పశు వైద్యం అందేదేలా!

- ఐదుగురి వైద్యుల కొరత
- 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న వైద్యునికి అక్కడ ఇంచార్జ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో పలు పశు వైద్య కేంద్రాలలో వైద్యుల కొరత కానవస్తుంది. జిల్లాలో 17 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రామాలలో పశువులకు చికిత్స చేయడంతో పాటు పలు రోగాలు రాకుండా టీకాలు, వ్యాక్సిన్‌లు వేయడానికి వైద్యుల కొరత స్పష్టంగా కానవస్తుంది. రామగిరి మండలం బేగంపేటలోని పనిచేస్తున్న వైద్యాధికారి వై.దుర్గాప్రసాద్ రెడ్డి గత ఏప్రిల్ నెలలో కరీంనగర్ మున్సిపాలిటీకి డిప్యూటేషన్ పై వెళ్లారు. దీంతో ముత్తారం డాక్టర్ కళ్యాణి ని ఇన్చార్జిగా ఇచ్చారు. ఈమె కూడా గత (మిగతా 2లో)




# టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ నజరానా

- "మోదీ గిఫ్ట్" పేరుతో ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ముందుకొచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే 12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం
- ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థుల ందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ (మిగతా 2లో)







# రాజన్న క్షేత్రంలో కార్తీక పౌర్ణమి శోభ

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో పాటు అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర ఆలయం బుధవారం భక్తులతో కిటకిటాలాడింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు శ్రీస్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులు వేకువ జాము నుండే పుణ్యస్నానాలు ఆచరించి, రాజన్నకు భీమన్నకు పంచామృతాలు నీటితో అభిషేకాలు చేసి స్వామివారిని దర్శించుకొని, సేవలో తరించారు. రాజన్న దేవాలయం ముందు భాగంలో రావి చెట్టు కింద, భీమేశ్వరాల యంలో ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలను వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కు చెల్లించి, స్వామి వారి కళ్యాణం, సత్యనారా యణ స్వామి వ్రతం, కుంకుమ పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించి, భక్తిని చాటు కున్నారు. భక్తుల రద్దీతో ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.




# వైద్యుల కొరత...పశు వైద్యం అందెదేలా!

*(మొదటి పేజి తరువాయి)*

నెల రోజులుగా సెలవులో ఉంది. ఇక కమాన్ పూర్ వైద్యుడు పోస్ట్ సంవత్సర కాలంగా ఖాళీగా ఉంది. ఇక్కడి డాక్టర్ సస్పెండ్ అయ్యారు. 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పత్తిపాక డాక్టర్ కు కమాన్ పూర్ వైద్యునిగా ఇంచార్జ్ ఇచ్చారు. మంథని పశువైద్య ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉంది. పుట్టపాక వైద్యాధికారి కూడా రావడం లేదు. ఈ పోస్ట్ కాస్త ఖాళీగా ఉంది. వైద్యుల కొరతతో పశువుల వైద్యం సరిగా అందడం లేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. పశువులను తీసుకొని వచ్చి వైద్యులు లేకపోవడంతో ప్రైవేటు మందులు కొనుకుం టున్నామని ఏకంగా ఓ రైతు కమాన్ పూర్ పశు వైద్యశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి వైద్యులను నియమించే ప్రక్రియపై దృష్టి సారించాలని రైతులకు కోరుకుంటున్నారు.

### కలెక్టర్, డైరెక్టర్ దృష్టికి తీసుకెల్లా:

**- కలకోట విజయభాస్కర్, పెద్దపల్లి జిల్లా వెటర్నరీ అధికారి**

వైద్యులకు కొరత ఉన్న సమస్యను జిల్లా కలెక్టర్, రాష్ట్ర పశు వైద్య శాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లాను. వైద్యులను త్వరలో నియమింపజేసే ప్రక్రియపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. వైద్యులు లేని మండలం లో ఇంచార్జ్ లుగా నియమించాం. సమస్య ఉంటే తన దృష్టికి తీసుకొని రండి.

### పశువుల ప్రాణాలు పోతే పట్టించుకునేది ఎవరు?:-

**- బోయిన సంతోష్, రైతు గుండారం**



పశువుల ప్రాణాలు పోతే పట్టించుకునేది ఎవరు? రైతులకు నష్టం చేయవద్దు . సరిగ్గా మందులు కూడా ఇవ్వడం లేదు. పశువుల డాక్టర్ ను నియమించండి.

### వైద్యులను తక్షణమే నియమించాలి

**- బాద్రపు కృష్ణమూర్తి, రైతు,రత్నాపూర్**



పశు వైద్యులను వెంటనే నియమించాలి. రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరైన వైద్యం అందకపోతే రైతులకు నష్టం వస్తుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

### పశువుల పట్ల చిన్నచూపు వద్దు

**- తోట శంకర్,రైతు,కల్వచర్ల.**



గ్రామాల్లో పశు వైద్యం పై చిన్న చూపు వద్దు. పశు వులకు పలు రోగాలు వస్తే చికిత్స చేసేది ఎవరు? మందులు కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. బయట కొనుక్కునే పరిస్థితి నెలకొంది. తక్షణమే వైద్యులను నియమించాలి.

# ప్లాన్ కాగితానికే... భవనం ఆకాశానికి

**- యదేచ్చగా కొనసాగుతున్న అక్రమ భవన నిర్మాణాలు - అక్రమ కట్టడాలకు నోటీసులే పరిమితం... చర్యలు శూన్యం.**

**- నిబంధనలు పాటించని భవన యజమానులు**

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్న వాటి గురించి పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు.అనుమతులు ఒకరకంగా తీసుకొని క్షేత్రస్థాయిలో మరోరకంగా పనులు చేస్తున్నారు.సెట్ బ్యాక్లను విడిచిపెట్టకుండా, అనుమతులు తీసుకున్న దానికంటే అదనపు అంతస్తుల నిర్మాణాలలు సాగిస్తున్నారు.అక్రమ నిర్మాణాలను అడ్డుకునే వారే కరువయ్యారు.

### - ఇచ్చిన అనుమతి ఒక్కటి... నిర్మించేది మరొకటి

సంబంధిత కార్యాలయం నుంచి పొందిన



అనుమతి ప్రకారం భవన నిర్మాణం కట్టుకోవాల్సి

ఉండగా,దాన్ని విస్మరించి అక్రమ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.భవన నిర్మాణంకు అనుమతి పొందిన యజమాని అనుమతికి విరుద్ధంగా సెల్లార్తో పాటు నాలుగైదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.గతంలో ఓ భవన నిర్మాణంలో సెల్లార్లు నిర్మించినందుకు గాను నానా హంగామా చేసి నోటీసులు ఇచ్చిన అధికారులు,ప్రధాన రహదారి ప్రక్కనే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సెల్లార్లు,నిర్మిస్తున్న అదనపు అంతస్తులను అటువైపు చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

## టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ నజరాన

*(మొదటి పేజి తరువాయి)*

జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులు న్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చువుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్ల లో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించు కున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు.వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాస టగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోదీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

## ప్రకృతి వైపరీత్యాల భారం రైతుల పైనే...

*(మొదటి పేజి తరువాయి)*

సంబంధించి ఆదేశాలు ఇచ్చినప్పటికి, యాసంగి సీజన్ ముగిసే సరికి ఎటువంటి చర్యలు కనిపించకపోవడంతో రైతులలో నిరాశ నెలకొంది. బిఆర్ఎస్ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్యం చూపుతోందని రైతులు విమర్శిస్తున్నారు. అకాల వర్షాలు, మొంథా తుఫాన్ కారణంగా పలు ప్రాంతాల్లో పంటలను ముంచిపోయాయి. ఈ సమయంలో ఫసల్ బీమా ఉంటే రైతులకు కొంత ఆర్థిక భరోసా లభించేదని రైతులు చెబుతున్నారు. ఈ పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, రైతులకు భరోసా కల్పించాలనే డిమాండ్ చేస్తున్నారు.

## కన్నుల పండువగా జ్వాలా తోరణోత్సవం

**- అమ్మవారికి పల్లకి , ఉయ్యాల సేవలు, సహస్ర దీపారాధన,**

**- భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**సూర్య కరీంనగర్**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్‌లోని దుర్గాభవానీ దేవాలయంలో కార్తీక మాసం పూజల్లో విశిష్టమైన జ్వాలా తోరణోత్సవాన్ని కన్నుల పండువగా ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ నిర్వహించారు. ఆలయ మాడవీధుల్లో కోలాటాలు, భజనలతో అమ్మవారిని పల్లకిలో ఊరేగించి జ్వాలా తోరణ ప్రవేశం చేయించారు. జ్వాలా తోరణోత్సం అనంతరం సహస్ర దీపారాధన, అమ్మవారికి పల్లకి సేవ, విశేష హారతు, ప్రత్యేక పూజలు, ఉయ్యాల సేవలను నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## బైక్ ను ఢీకొన్న కారు

**- అయ్యప్ప భక్తులకు తీవ్ర గాయాలు**

**సూర్య - సుల్తానాబాద్**




కార్తీక పౌర్ణమి రోజున మాలధా రణలో ఉన్న అయ్యప్ప భక్తుల ఇళ్లలో విషాదం చోటుచేసుకుంది. మండలంలోని నీరుకుల్ల శ్రీ మానేటి రంగనాయక స్వామి ఆలయం సమీపంలోని బ్రిడ్జిపై కారు ఢీకొనడంతో ఇద్దరు అయ్యప్ప మాలధారులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు అయ్యప్ప భక్తులు బుధవారం లక్షెట్ పేట్ మండలం గూడెం గుట్ట గురుస్వామి వద్ద అయ్యప్ప మాల ధరించి తిరిగి ఇంటికి వస్తుండగా. బ్రిడ్జిపై కారు వేగంగా దూసుకొచ్చి బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బత్తిని వీరస్వామి గౌడ్ కాలు నుజ్జు అయింది. నందికొండ రాం రెడ్డి కాలు, విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కల్లు గీత వృత్తి తో జీవనం సాగిస్తున్న బత్తిని వీరస్వామి గౌడ్ కాలు నుజ్జు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కాలు తీసివేయాలని వైద్యులు సూచించినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. కాలు నుజ్జు కావడంతో ఉపాధి కోల్పోయిన వీరస్వామి గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర

## - భారీగా తరలివచ్చిన భక్తులు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు స్వామి వారి తిరునాళ్ళు (జాతర), నాగవెళ్ళి మహోత్సవం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తిరునాళ్ళు (జాతర) సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు భక్త జనంతో కోళాహలంగా మారాయి. ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తుల విగ్రహాలను మేళతాళాల మధ్య పల్లకిలో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి కోవెల వద్ద తిరునాళ్ళు (జాతర)కు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్ తెలిపారు. జాతర సందర్భంగా వచ్చిన భక్తుల కొరకు రుద్రంగి వాస్తవ్యులు డాక్టర్ నర్సింగరావు కుమారుడు లింగాల వెంకటేశ్వరరావు సుమారుగా పది వేల మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారిని వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఏఎస్పి శేషాద్రిని రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలకు ఏళ్ల వేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. లింగాల వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారి నాగవెళ్ళి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు, ప్రజాప్రతినిధులు హాజరై స్వామి వారి నాగవెళ్ళిని కనులారా తిలకించారు. రాత్రి నిత్యవైష్ణవులచే ఏర్పాటు చేసిన యక్షగాణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరునాళ్ళకు రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు స్వామివారి మెట్ల వద్ద జ్యోతిలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.







# మండల ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

## - దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు


**సూర్య ఇల్లంతకుంట**




మండల ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పరిష్కరించాలని దళిత బహుజన ప్రజా నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక ఉద్యమ కారుడు, ఏమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికి మండలం అభివృద్ధి చెందకపోవడం బాధకరమన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేటికీ మండల ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే పెద్ద మండలం ఇల్లంతకుంట అభివృద్ధిలో శూన్యం, స్వార్ధ రాజకీయ నాయకులకు ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేకపోవడం సిగ్గు చేటన్నారు.ఇల్లంతకుంట నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతలమయం కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బస్‌లో ప్రయాణం చేయడానికి ప్రజలు భయం దోళనకు గురవుతున్నారు. మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ నెల 9న మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్,బీసీ సంఘాల సీనియర్ నాయకులు మ్యాకల మల్లేశం, ఏనుగుల లింగన్న,ప్రజా సంఘాల నాయకులు సామ నర్సింహా రెడ్డి,రమేష్, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి బరిలో నేతలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**







రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కొనసాగుతున్నారు. నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ప్రధానంగా నలుగురు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేం దర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,సీనియర్ పార్టీ నాయ కులు కనిమేని చక్రధర్ రెడ్డి,కూస రవీందర్‌ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరస య్యతో పాటు మరికొంతమంది అభ్యర్థులు కూడా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. అయితే ప్రధానంగా ఈసారి అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిని వరించే అవకాశం ఉన్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మహేందర్ రెడ్డితో పార్టీ అధిష్టానమే నామినేషన్ వేయించినట్లు సిరిసిల్లలో చర్చ జోరుగా సాగుతోంది.

# పోచమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

## - ప్రతి ఇంటిలో మహిళలు తులసి, ఉసిరి మొక్కలను ఘనంగా పూజిస్తారు

**సూర్య బోయినపల్లి**





మండలం తడగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, మంగళ హారతి పూజ నిర్వహించి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ మాసంలో ప్రతి ఇంటిలో పౌర్ణమి రోజు తులసి, ఉసిరి మొక్కను పెట్టి కళ్యాణం నిర్వహించి మహిళలలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తిక మాసంలో ప్రీతికరమైన పవిత్రమైన ఈ రోజును కొనియడతారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ "సుధగోని" వంశం నిర్వాహకులకు, నిషితకు సన్మానం

**సూర్య ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమి కి నిర్వహించే సుధగోని వంశ కుటుంబ సభ్యులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో ఆదర్శప్రాయమైందని కాంగ్రెస్ నాయకుడు కాసుపాక శంకర్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను ఘనంగా శాలువాతో సన్మానించారు. తొలి దశలోనే ఎంబీబీఎస్ సాధించిన బొంగోని నిశితను శంకర్ శాలువ కప్పి సన్మానించారు.అదే విధంగా గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఉపాధ్యక్షుడు అంతటి రమేష్ లను సత్కరించారు.శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ప్రతి పౌర్ణమి రోజూ జరుగుతున్న అన్నదాన కార్యక్రమం సమాజ సేవకు ప్రతీకగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు పాల్గొన్నారు.



# మ్యాచర్ నిబంధన లేకుండా దాన్యం కొనుగోలు చేయాలి

## - బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మ్యాచర్ నిబంధన లేకుండా ఐకెపి సెంటర్లలో ఉన్న రైతుల వద్ద నుండి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు అకాల వర్షాలు తడిసిన ధాన్యంతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు మాత్రం జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొంటూ రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఐకెపి సెంటర్ల వద్ద రైతులు ధాన్యం నిలువలతో పడిగాపులు కాస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని ఆరోపించారు. ఎద్దు ఏడ్చిన యవసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు ఎరగాలని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వంతో పాటు అధికారులు మ్యాచర్ నిబంధన లేకుండా రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని, లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు బూర శేఖర్,మిరియాల్ కార్ బాలాజీ, సొల్ల క్రాంతి కుమార్, రేపాక రామ చంద్రం, పరమేష్, మొకిలి విజేందర్, కోడె రమేష్, లక్పతి నాయక్, పాల్గొన్నారు.

# దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



ప్రకృతిని మించిన దైవం లేదు చెట్టు పుట్ట, రాయి రప్పు, కొండకోన,పశువులు,మనుషులు,ప్రతి ప్రాణి కోటి కూడా ప్రకృతి మాత యొక్క స్వరూపాలే, ప్రకృతి యొక్క మహా స్వరూపాన్ని దర్శించడం ఎవరితరము కాదు. ప్రకృతి అందించే ఆనందాలను అనుభవించడం మనసున్న ప్రతి ఒక్కరికి సాధ్యమే,ఆ ప్రకృతి మాత యొక్క విశ్వ విరాట్ స్వరూపమం,ఆధ్యాత్మికపరంగా హిందువులకు అత్యంత పవిత్ర మాసం, దేవతలు దివి నుండి భువి కివిచ్చేసే అద్భుత మాసం,కార్తీక మాసాన వచ్చే కార్తీక పౌర్ణమి అంటారు. భారతదేశము సర్వదేవతలకు నిలయం, కార్తీక పౌర్ణమి నాడు సర్వదేవతలు భువికి విచ్చేసి ప్రకృతిని పరవశింపజేసి మానవులను తరింపజేసే అద్భుతమైన ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పెగడపల్లి, బతికపల్లి, వెంగలాయిపేట, నంచర్ల, శివ, విష్ణు ఆలయాల్లో కార్తీకమాస శోభ సంతరించుకున్నాయి. బ్రహ్మ ముహూర్త సమయంలో భక్తులందరూ సాంప్రదాయ ఆచారాలతో భక్తి శ్రద్ధలతో, ఆలయాల్లో ఉసిరి చెట్టు కింద దీపారాధనలు చేసి, తమ కష్టాలు తొలగిపోవాలని, సంవత్సరానికి సరిపడా 365 వత్తులు వెలిగించారు. మహిళలు కార్తీక దామోదర అంటూ దీపా దానాలు చేశారు. ఆలయాల్లో సత్యనారాయణ స్వామి, కేదారేశ్వర వ్రతాలు, ప్రత్యేక పూజలు వనభోజనాలు నిర్వహించారు. సాయంకాలంలో ఆలయాల్లో దీప జ్యోతులను వెలిగించి, తమ జీవితాల్లో కూడా వెలుగులను సంతరించుకోవాలని పూజలు చేశారు. ఆలయాల్లో భక్తులతో కార్తీక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగరాజు,శ్రీనివాసచార్య,గుండి శ్రీనివాస శర్మ,మహేంద్ర చార్య, వినయ్ శర్మ, శ్రీనివాస్,చల్ల మధు,ఆలయ కమిటీ చైర్మన్‌లు ఓరుగల శ్రీనివాస్,ఎలగొండ వెంకట రమణ, బూరుగు జలపతి, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**



గురునానక్ జయంతి వేడుకలు భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తా వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ సిక్కు మత స్థాపకులు గురునానక్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, సిక్కు సోదరులకు శుభాకాంక్షలు. వినయం, సేవాభావంతో జీవితాన్ని గడపాలని చెప్పిన గురునానక్ సందేశం సదా అనుసరణీయమని అన్నారు. గురునానక్ ప్రవచించిన ప్రేమ, కరుణ, మానవతా సందేశాలు అందరినీ సరైన మార్గంలో నడిపిస్తాయని ఆయన ఆకాంక్షించారు. శ్రమ గౌరవాన్ని, సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోవాలని గురునానక్ బోధించారని ప్రజలు సోదరభావం, సామరస్యం, ఆత్మగౌరవంతో జీవించాలనే చింతనను ప్రపంచానికి చాటి చెప్పారని సీఎం కొనియాడారు. గురునానక్ జీవితం, ఆయన బోధనలు మానవాళికి నిరంతరం ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, సమరసత వేదిక అధ్యక్షుడు గంగాధర్ నారేందులా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొందుకూరు శ్రీనివాస్, వేముల దేవ రాజం, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, మాజీ కౌన్సిలర్ బందారి మల్లికార్జున్, తునికి అంజన్న, చిలుక రాజన్న, బాశెట్టి ప్రభాకర్, ఎడమల వెంకటరెడ్డి, సిరిపురం గంగారం, గణపతి నరేందర్ రాజు, ఆర్ఎస్ఎస్ వీరన్న, చిలుక సత్యం పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం శైవ క్షేత్రాలు భక్తులతో క్రిక్కిరిపోయాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయం, గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం, బ్రాహ్మణ విధి హరిహర ఆలయం, విశ్వేశ్వరాలయం, శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయలలో కార్తీక పౌర్ణమి చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారలకు ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలో బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు, మహిళలు కుటుంబ సమేతంగా ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని మహాదేవునికి బిల్వపత్రాలు సమర్పించి, బ్రాహ్మణోత్తములకు దీప దానాలు, కూసుమాండధానాలు, సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు ఆలయ సత్సంగ్ సభ్యులచే స్వామివార్ల నామస్మరణతో భజనలతో ఆలయమంతా స్వామి అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను, ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవకుమార్, ఫౌండర్స్ గౌరిశెట్టి రామ్మూర్తి దేశాయ్, వారి సహోదరులు, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, అర్చకులు రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, శశాంక శర్మ, భార్గవ శర్మ, ఆలయ సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు అధిక సంఖ్యలో మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

## ఈ నెల 10న ఉచిత కృత్రిమ కాలు కొలతల శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల ఐఎంఏ భవన్‌లో ఈ నెల 10 సోమవారం ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) కొలతల శిబిరము ఆపి హెల్త్ క్లినిక్ - రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్, ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ నిజామాబాద్ వారి సహకారముతో నిర్వహిస్తున్నట్టు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ప్రెసిడెంట్ శ్యామ్ అగర్వాల్, ఆపి ప్రెసిడెంట్ మంచాల కృష్ణ, రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ ప్రెసిడెంట్ ఏవిఎల్ఎన్ చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు వివిధకారణాల వలన ఎవరికైనా కాలు తీసివేయబడినచో వారికి కృతిమ కాలు (జైపూర్ పూట్) పొందవచ్చునని, అవసరము ఉన్నవారు సెల్ నం.92469 90055 రాహుల్ వాట్సప్ ద్వారా పేరు నమోదు చేసుకోగలరని కోరారు.

## సన్న వడ్ల బోనస్ విడుదల చేయాలి

**సూర్య రాయికల్**



గత రబీ సీజన్ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వానికి రైతులు అమ్మిన సన్న వడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలని రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి కోరారు.సన్న వడ్లు దిగుబడి రాదని తెలిసి 500 బోనస్ దృష్టిలో పెట్టుకొని వేసంగిలో సాగు చేసిన రైతులకు ఇప్పటి వరకు బోనస్ అందలేదనీ ఆయన అన్నారు,తుఫాన్ ద్వారా పొలాలు నీట మునిగి రంగు మారిన దాన్యా న్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు.ఈ ఖరీఫ్‌లో సన్నవడ్లు సాగు చేసిన రైతులకు కొనుగోలు కేంద్రాలను మూడు నాలుగు గ్రామాలకు ఒకటి చొప్పున అందుబాటులో ఉండే విధంగా సెంటర్లను కేటాయించాలనీ ప్రభుత్వంను కోరారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ, ఏకాగ్రత

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ రక్షణ, ఏకాగ్రత, ఆరోగ్యం పెంపొందుతాయనీ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న సెకండ్ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోస్టర్ ను జగిత్యాలలో పావని కంటి ఆసుపత్రి వద్ద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల కరాటే ఛైర్మెన్ యం.లింగయ్య, ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్,కో ఆర్గనైజర్ గంగాధర్,ఆకాష్,మహెూదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గెంటేసిన కొడుకులు

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి చెందిన కంచెటి నారాయణ, నర్సమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి కొడుకులు మంగళవారం సాయంత్రం ఇంట్లోంచి గెంటి వేశారు. ధీంతో సదరు వృద్ధులు సీనియర్ సిటిజెన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంట్లో రాత్రి ఆశ్రయమిచ్చి బుధవారం ఉదయమే నారాయణ, నర్సమ్మల కొడుకులను, కోడళ్ళను అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు స్పందించి ఆ వృద్ధ తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పి, సమ్మతి పత్రం అసోసియేషన్ కు రాసిచ్చి వారిని ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాతం, వెల్ముల ప్రకాష్ రావు, పి.సీ. హన్మంత్ రెడ్డి, కరుణ పాల్గొన్నారు.

## కలిగోట జాతరలో లక్ష్మి నరసింహా రావు

**సూర్య-కథలాపూర్**



మండలంలోని కలిగోటలో సత్యనారాయణ స్వామి జాతరకు బుదవారం బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చలిమెడ లక్ష్మి నరసింహా రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు గడ్డం భూమరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గంగం గంగారెడ్డి, మామిడి పెల్లి రవి, మల్యాల రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు సరోజ-సీతా రాం, చీటి విద్యా సాగర్ రావు,కొలి నరేందర్, గోపు శ్రీనివాస్,జలగం కిసాన్ రావు, జిల్లా రాజు, సోమా దేవేందర్ రెడ్డి, బాల్క సంజీవ్, ముస్కరి కిరణ్, తీరు జానీ, జవ్వాజి శ్రీనివాస్, కాసరపు జలంధర్, ముంజ దశాగౌడ్, మంచాల మహేష్,అంబటి రామ కృష్ణ తదితరులు ఉన్నారు.

## గుట్ట రాజేశుని సన్నిధిలో టౌన్ సిఐ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో బుధవారం జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి సందర్బంగా గుట్ట పై కొలువైన శివుడికి సిఐ కరుణాకర్ అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్ గోత్ర నామాధులతో సీఐ కరుణాకర్ పేరిట అర్చన చేసి ఆశీర్వధించారు. ఆలయం పక్షాన సీఐని పూజారి జగదీశ్వర్ సన్మానించారు.





## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**- శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు - జగదాంబ ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలు కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే ఆలయాల్లో క్యూ కట్టి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకదీపం వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వది ంచారు. ఆలయాల్లో సామూహికంగా దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని యోగస్థ అయ్యప్ప స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. స్థానిక హుస్సేన్ మియా వాగులో ఇసుక లింగం ప్రతిష్టించి భక్తులు దీపాలు వెలిగించారు. బ్రాహ్మణులకు దీప దానాలు వస్త్ర దానాలు దక్షిణ తాంబూలాలు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదం తీసుకున్నారు. మండలంలోని కునారం గ్రామంలోని జగదాంబ ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ ,నిట్టూరి త్రిలోక్ శర్మ లు సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డొంకెన విజయ మొగిలి, మాజీ ఎంపిటిసి కొల్లూరి రమ రాయమల్లు, సాధనవేన కొమురయ్య, నారగోని లక్ష్మణ్, దాసి శ్రీనివాస్, సిరిపురం రమేష్, గీట్ల శ్రీలత, ప్రవీణ్, రాజు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో ఊషన్నపల్లి ఉపాధ్యాయుల ప్రతిభ

**- రాష్ట్రస్థాయి ఆన్ లైన్ పాటల పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎంపిక**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లు రాష్ట్రస్థాయి ఆన్లైన్ పాటల పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచారు. జమ్మికుంటకు చెందిన ఫ్యాక్ట్ స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఆన్ లైన్ పాటల పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పాటల పోటీలో లైకుల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ఈ పాటల పోటీలో పాల్గొన్న ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాశాల ఉపాధ్యాయులు సురేష్ కుమార్, ఈర్ల సమ్మయ్య లు పాల్గొన్నారు. సురేష్ కుమార్ 684 లైకులు, 3,942 వ్యూస్ తో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవగా, ఈర్ల సమ్మయ్య 607 లైకులు, 7,455 వ్యూస్ తో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో జమ్మికుంట ఏరియాకు చెందిన యేభూషి సతీష్ కుమార్ 842 లైకులు, 4,915 వ్యూస్ తో ప్రథమ స్థానంలో నిలిచారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు సురేష్ కుమార్, ఈర్ల సమ్మయ్య రాష్ట్ర స్థాయి ఆన్లైన్ పాటల పోటీలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవడంతో గ్రామస్తులు, మండల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి మిత్రులు శ్రేయోభి లాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకే స్కూల్ నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో ఎంపిక కావడం గొప్ప విషయంగా భావిస్తున్నారు. దీంతో ఊషన్నపల్లి పేరును రాష్ట్రస్థాయిలో తీసుకెళ్లినట్లయింది. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ జమ్మికుంటకు చెందిన ప్యాక్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్యాక్ట్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి ఉపాధ్యాయుల్లో దాగి ఉన్న కళను వెలికి తీయాలని ఆయన కోరారు. తాను పాడిన 'అమ్మ పాడే జోల పాట' ను విశేషంగా ఆదరించి, చూసి, అధిక సంఖ్యలో లైకులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఈర్ల సమ్మయ్య ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. తన చేపడుతున్న కార్యక్రమాలను వీక్షించి, అభిమానించి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్తిక పౌర్ణమి శోభ.. ఆలయాల్లో రద్దీ

**సూర్య పెద్దపల్లి**



కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైనదిగా భావించే కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి రోజున శివుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మారుమోగాయి. భక్తుల రద్దీ దృష్ట ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## ఆర్జీ-3 ఎస్.సి లైజన్ ఆఫీసర్ మహేష్ కు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3,అడ్రియాల డివిజన్ ఎస్.సి అసోసియేషన్ లైజన్ ఆఫీసర్ గా నియమితులైన గడిపల్లి మహేష్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు 140/2018 ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓసీపీ-2 అడిషనల్ మేనేజర్ గడిపల్లి మహేష్ ను ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్ గా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ సంపత్, బ్రాంచ్ సెక్రటరీ ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్వల విజయ్ కుమార్, ఫిట్ కార్యదర్శి మహంకాళి శంకర్, దయాల్ శర్మ, బోటుకు కుమార్, ట్రిప్ మెన్ కే.లక్ష్మయ్య, ములుగు నరేష్, రామస్వామి, హెచ్ఓయం గాజుల ఓదెలు, తిరుపతి, కొవ్వూరు మల్లేష్, పాల్గొన్నారు.

## భూమయ్య కళ్ళు సజీవం

**- మానవత్వాన్ని చాటుకున్న కుటుంబ సభ్యులు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




ఆయన మరణించినా ఆయన కళ్ళు మాత్రం సజీవంగానే ఉన్నాయి.. విషాదంలోనూ కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటారు. మరణించిన వ్యక్తి కళ్ళను దానం చేసి మరొకరికి చూపును ప్రసాదించే అవకాశం కల్పించారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ నివాసి, రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు అల్లెంకి సత్యనారాయణ తండ్రి అల్లెంకి భూమయ్య మరణించారు. ఈ విషాద సమయంలో కూడా మృతుని కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకుంటూ భూమయ్య నేత్రాలు దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ విషయాన్ని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకెళ్లగా వారు ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి సమాచారం అందించారు. ఐ బాల్ కలెక్షన్ టెక్నిషియన్ ప్రదీప్ భూమయ్య రెండు నేత్రాలను సేకరించి ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ కు పంపించారు. విషాద సమయంలో కూడా తమ తండ్రి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు చూపులేని అందులకు చూపును ప్రసాదించిన భూమయ్య కుమారులు అల్లెంకి శంకరయ్య, అల్లెంకి సత్యనారాయణ, అల్లెంకి వెంకటేశం, అల్లెంకి రాజేందర్, కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. కళ్ళు సేకరించినట్లు ధృవీకరణ పత్రం అందజేశారు.

## వైభవోపేతంగా లక్ష్మీ నృసింహ స్వామి కల్యాణం

**పెద్దపల్లి రూరల్**




మండలంలోని దేవుని పల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణం బుధవారం వైభవోపేతంగా జరిపించారు. ఉత్సవ విగ్రహాలను అలంకరించి స్వామి వారి కల్యాణం మంగళ వాయిద్యాలు వేదమంత్రోచ్చరణాల మధ్య కన్నుల పండుగగా అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, శ్రీకాంత్ చార్యులు, రామాచార్యుల సమక్షంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, కార్యనిర్వహణ అధికారి ముద్దసాని శంకర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, సతీష్, సురేష్, శ్రీనివాస్ , రాజమౌళి గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ...**

దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కళ్యాణం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను డిసిపి కరుణాకర్ పరిశీలించారు. ఈనెల 10న రథోత్సవం ( జాతర) జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, రూరల్ ఎస్సై మల్లేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ముక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య, నాయకులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకే

## - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ధీమా

**సూర్య, తిమ్మాపూర్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన తిమ్మాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకేనని పేర్కొన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. దోచుకో,దాచుకో చందంగా పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. పదేళ్లలో పొందని సంక్షేమ ఫలాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం



ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. ముఖ్యంగా ముస్లింలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ముస్లింలకు సంబంధించిన పాఠశాలను అనేకం మూత వేసిందని, ప్రవేశాల్లోనూ కోత విధించిందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ల పేరిట వారిని నయవంచనకు గురిచేసిందన్నారు. ఎన్నికల సమయంలో ముస్లింలపై ప్రేమ ఒలకబోసిన అప్పటి బీఆర్ఎస్ పాలకులు ఒక్క ముస్లింని కూడా రాజ్యసభకు ఎందుకు పంపించలేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ సాగించే ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గోగూరి నర్సింహా రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, సిరిగినేని కొండాల్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, బి.కొండయ్య గౌడ్, చింతల లక్ష్మా రెడ్డి, పోలు రాము, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు సత్యనారాయణ రావుకు హరీష్ వర్మ టీమ్ నివాళి

**సూర్య, వీణవంక**



మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు అకాల మరణం పట్ల తన్నీరు హరీష్ రావు టీమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హరీష్ వర్మ అప్పని, ఇతర సభ్యులు బుధవారం తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని వారి నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని టీమ్ సభ్యులు కోరుకున్నారు. ఈ నివాళి కార్యక్రమంలో కాట్రేవుల అజయ్, శివ, నాగరాజు, సుమన్, కౌశిక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు చెల్లించాలి

**- సిపిఐ డిమాండ్**

**సూర్య, తిమ్మాపూర్**



మొంథ తుఫానుతో పర్లపల్లి, పోలంపెల్లి,మల్లాపూర్, మొగిలిపాలెం ప్రాంతాల్లో వరి పంటలు భారీగా నష్టపోయాయని సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ బోయిని తిరుపతి తెలిపారు.పర్లపల్లి గ్రామంలో వరి పంట నీటమునిగి దెబ్బతిన్న పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన ఆయన మాట్లాడుతూ "రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే ఎకరాకు 50 వేల చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలి. లేనిపక్షంలో సిపిఐ పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉంటాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు న్యాలం శ్రీనివాస్, పడాల రాజయ్య, కుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



కార్తీక మాసంలో పౌర్ణమి రోజున వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం హుజూరాబాద్ ప్రాంతంలోని భక్తులు పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక పౌర్ణమి పండుగ రోజు జరుపుకునే పూజల కోసం మార్కెట్ లో ప్రజలు ఉసిరి కొమ్మ, ప్రమిదలు, పూలు, పండ్లు కొనుగోలు చేశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని ప్రత్యేకంగా అలంకరించిన తులసి కోట వద్ద రాధాకృష్ణుల విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి కొమ్మలను ఉంచి ప్రార్థించారు. కృష్ణునికి ఇష్టమైన తులసి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తే భగవంతుడు తమ కోరిన కోర్కెలు తీర్చుతాడని నమ్మకం ప్రజల్లో ఉంది. తులసి కోట వద్ద పూజల అనంతరం మంగళహారతులు ఇచ్చి వత్తులను కాల్చారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి టపాకాయలు కాల్చారు. దేవాలయాలకు వెళ్లి తమ కుటుంబాలను చక్కగా చూడాలని పూజలు నిర్వహించారు. దేవాలయాల వద్ద భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## అంజన్న ఆలయంలో ఆర్జిత సేవల ధరలు పెంపు

**- ఆలయ ఈవో శ్రీకాంత్ రావు**

**సూర్య, మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్జిత సేవల ధరల పెంపును నవంబర్ 15 నుండి అమలు చేయనున్నట్లు బుధవారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. బుధవారం ఆలయ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయంలో నూతనంగా ప్రవేశపెట్టిన మరికొన్ని ఆర్జిత సేవాల వివరాలను తెలిపారు. సుప్రభాత సేవా (ఇద్దరికీ మాత్రమే), వడమాల భోగము, మాన్య సూక్త హెూమము, శని గ్రహ పీడ నివారణ పూజ ఆలయంలో అందుబాటులోకి రానున్నాయి. గతంలో ఉన్న ఆర్జిత సేవలు చందనం పూజ, అంతరాలయ దర్శనము, గండ దీపము, శాశ్వత అభిషేకము (10 సంవత్సరాలకు), 11 రోజుల హారతి ధరలను పెంచునున్నట్లు ఆయన తెలిపారు.కొండగట్టు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు మరింత ప్రియం కానున్నాయి. ఆర్జిత సేవల ధరలను పెంచుతున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలపడంతో అంజన్న భక్తులు ఆవేదన చెందుతున్నారు. కొండగట్టు ఆంజనేయస్వామిని పేద మధ్యతరగతి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. వారి శని బాధలు నుండి విముక్తి పొంది లక్ష్మీ కటాక్షం కలగాలని కొండగట్టులో అనేక పూజలు నిర్వహిస్తుంటారు. ఆర్జిత సేవల ధరల పెంపుతో పేద మధ్యతరగతి భక్తులకు ప్రత్యేక పూజలు మరింత ప్రియంగా మారనున్నాయి. ఆర్జిత సేవల ధరలు పెంచడంతో అంజన్న భక్తులపై ఆర్థిక భారం పడనుంది.

## కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల ప్రజలకు, శ్రీ సీతారామ చంద్ర స్వామి భక్తులకు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలను తెలియజేశారు. శివునికి, విష్ణువుకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి రోజున కార్తిక దీపాలను వెలిగించడం వలన తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని ఆయన అన్నారు. ఈ పండుగను శుభదినంగా జరుపుకుంటామన్నారు. అలాంటి ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటి లోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగులు నింపాలని, ఆనంద కాంతులతో ప్రతి కుటుంబంలో, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకుంటూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేశారు. అనంతరం దేవస్థానానికి వచ్చిన భక్తులకు ప్రజలకు లడ్డు, పులిహోరలను ప్రసాదంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్త రామ్ రెడ్డి, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, నవీన్, ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష విరాళం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని బుధవారం హైదరాబాద్ వాస్తవ్యులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ ఎన్ జీ వొస్) కోశాధికారి ముత్యాల సత్యనారా యణ గౌడ్, మాలతి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు స్వామివారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1,00,000 విరాళం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీ సంజీవ్ కుమార్ కు ఈ విరాళాన్ని అందజేశారు. వారి వెంట సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన జీఎం (ఆర్ అండ్ డి)

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో జీఎం (ఆర్ అండ్ డి) చిట్టా వెంకట రమణ శర్మ బుధవారం విధులలో చేరారు. ఆయనను శాలువాతో అధికారులు సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఈయనకు పదోన్నతి కల్పించింది.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సూర్య, కొత్తపల్లి**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బి.ఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లు,విద్యార్థులకు ఇచ్చిన హామీలు,యువత కు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో తీవ్రంగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్. ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హత లేని ఆర్ఎంపీపై ఎఫ్ఐఆర్ నమోదు

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ రవీందర్ రెడ్డి అనే వ్యక్తి అర్హత లేకుండా అల్లోపతి వైద్యం నిర్వహిస్తున్నట్లు ఆరోపణలతో స్థానిక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ చర్యను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డా. యెగ్గన శ్రీనివాస్ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు చేపట్టారు. ఈ కేసు జాతీయ వైద్య కమిషన్ చట్టం, 2019 (NMC Act), రాష్ట్ర వైద్య చట్టాల ప్రకారం నమోదు చేసి నట్లు సమాచారం.డా. శ్రీనివాస్ మాట్లాడుతూ "అర్హత లేని వైద్యులు ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడుతున్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లేదా NMC లో నమోదు పొందిన వైద్యులకే ఆధునిక (అల్లోపతి) వైద్యం చేయడానికి హక్కు ఉంది," అని స్పష్టం చేశారు.అలాగే ప్రజలు, అధికారులు తమ పరి ధిలో అర్హత లేని వైద్యుల గురించి వెంటనే సంబంధిత అధికారులకు సమా చారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు."ఈ ఎఫ్ఐఆర్ అర్హత లేని వైద్యులందరికీ స్పష్టమైన హెచ్చరిక చట్టపరమైన చర్య తప్పదన్న సందేశం ఇది," అని డా.యెగ్గన శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న సామాజిక సేవకులు, బిజెపి జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని సీతారాంపూర్ లో జరిగిన కార్తీక పౌర్ణమి వేడుకల్లో కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు, బిజెపి జిల్లా నాయకులు, అనుమల్ల చంద్రమౌళి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ దేవుడి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అను మల్ల చంద్రమౌళి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సాగిన

# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం

**సూర్య కరీంనగర్**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. సత్యనారాయణ స్వామి వ్రతాలకు నేడు శ్రీ మహాశక్తి దేవాలయం ఒక తెలంగాణ అన్నవరంగా మారింది. దేవాలయంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపం వేయగా, అందులో సామూహికంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా జరిగింది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఆలయ వేద పండితులు ఇట్టి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శివ కేశవుల ఆరాధనకు ముఖ్యమైనది. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేసే పవిత్రమైన పూజ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల, సత్యనారాయణ స్వామిని పూజించడంవల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కష్టాలనుండి విముక్తి లభిస్తుందని, విశేషంగా కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని,



ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా భార్యాభర్తలు ఆనందంగా ఉండేందుకు ఈ సత్యనారాయణ స్వామి వారు కాపాడుతారని హిందువుల విశ్వాసం. ప్రజల యొక్క పాపాలను, బాధలను, కష్టాలను తీర్చే వ్రతం ఈ సత్యదేవుని వ్రతమని సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునికి చెప్పినట్లు పురాణాలు మనకు చెబుతున్నాయి. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో బుధవారం రోజున చేపట్టిన శ్రీరమా సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలోచి అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పూజ అనంతరం ఆలయ అర్చకులు వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదంతో పాటు ఆశీర్వదించారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు తులసి చెట్టు వద్ద వివిధ దేవతా వృక్షాల వద్ద కార్తీకదీపం వెలిగించి మొక్కలు చెల్లించారు. కార్తీక పౌర్ణమి రోజున దీపారాధన ప్రధాన అంశం. ఎవరైతే ఆలయాల్లో లేదా పవిత్ర స్థలాల్లో దీపాలను దానం చేస్తారో వారికి కోటి జన్మల పుణ్యం లభిస్తుందిని, ఈ దీపం మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని తద్వారా మోక్ష ప్రాప్తికి దారి చూపుతుందని హిందువుల విశ్వాసం. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు దేవాలయంలో దీప దానాలను అందించారు.



# ప్రధాన రహదారిపై గుంతలతో జంకుతున్న వాహనదారులు


**- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరాంటూ ప్రశ్నిస్తున్న ప్రయాణికులు**

**- ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలంటున్న వాహనదారులు**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ పరిధిలో ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను కూల్చడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నని తెలియక వాహనాధారులు ప్రయాణికులు జంకు తున్నారు.కంకర తెలి లోతుగా ఉన్న గుంతలు ప్రయాణికుల ప్రాణాల మీదకి తెచ్చేలా ఉందని,ఇప్పటికే చాలామంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ఇదే రహదారిపై అధికారులు రాకపోకలు సాగిస్తున్న తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు సాఫ్ గా ఉండి అక్కడక్కడ భారీ గుంతలు పడడంతో

చీకట్లో అక



స్మాత్తు గా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాపాయం జరగకముందే ఈ గుంతలను పూడ్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.నాణ్యత పనుల లోపంతో

నిత్యం అదే స్థలాల్లో గుంతలు పడడంతో వాహనదారులు ప్రయాణికులు అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఇంటికి చేరుకుంటున్నారు.రాష్ట్రంలో పలుచోట్ల ఇలాంటి గుంతలతో భారీ ప్రమాదాలు జరుగుతున్న ఇక్కడ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. ముల్కనూర్ నుండి కొండాపూర్ వరకు ఉన్న మూలమలుపుల వద్ద,ప్రమాదకరంగా ఉన్న చోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు పదే పదే కోరుతున్న ఎందుకు స్పందించడం లేదంటున్నారు.ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనాల టైర్లు పెలడంతో పాటు నడుము నొప్పులతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

## ప్రమాద భీమా అందజేత

**సూర్య మానకొండూర్**



శ్రీ ప్రసన్నాంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం గట్టు దుద్దెనపల్లి -1 సంఘం సభ్యుడైనా మయోజుల శివ కుమార్ ప్రమాదవశాత్తు స్వర్గస్తులైనారు.వారి నామినీ అమ్మ (సులోచన)కు ప్రమాద భీమా క్లైమ్ 2,00,000 రూపాయలు సమితి అధ్యక్షులు మాధన వీరయ్య, సంఘం అధ్యక్షులు ఆకుల తిరుమల్ రావు, వీరాంజనేయ సంఘం అధ్యక్షులు గట్టు నాగయ్య, ఉపాధ్యక్షులు పెంచాల జలపతి పాలకవర్గ సభ్యులు శీలం రామయ్య, పెంచాల రంగయ్య,రాధారపు కుమారస్వామి,కోలా శ్రీనివాస్, గోండ తిరుపతి, బోర్ల రాజు,బండపెల్లి తిరుపతి, మడ్డి శ్రీనివాస్, పాంద్రాల శ్రీనివాస్, సంఘం అకౌంటెంట్ పడాల శ్రీనివాస్ సమక్షంలో అందజేయడం జరిగింది.

## వీణవంకలో కార్తీక పౌర్ణమి వైభవం...

**సూర్య వీణవంక**



పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా వీణవంక మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, వల్భాపూర్, ఘన్ముకుల, చల్లూరు, బ్రాహ్మణపల్లి దేవస్థానాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి శివనామ స్మరణను స్మరిస్తూ దర్శనం పొందారు. ఉదయాన్నే ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని ప్రత్యేకంగా అలంకరించిన తులసి కోట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి కొమ్మలను ఉంచి ప్రార్థించారు. తులసి కోట వద్ద పూజల అనంతరం మంగళహారతులు ఇచ్చి వత్తులను కాల్చారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో కాకతీయుల కాలానికి చెందిన పురాతన శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు శివప్రసాద్ శివ లింగానికి అభిషేకాలు, అర్చనలు జరిపి భక్తుల సంకల్పాలను సమర్పించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి దీపారాధనల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగి



ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామస్థులు సాంప్రదాయంగా దీపోత్సవాన్ని నిర్వహించి వందలాది దీపాలతో దేవాలయాన్ని ప్రకాశింపజేశారు. కార్తీక పౌర్ణమి పవిత్రతలో భాగంగా భక్తులు పాలు, నీటితో అభిషేకాలు చేసి శివనామస్మరణలో తరించారు. కాగా పండుగ వాతావరణంలో మొలంగూర్ గ్రామం భక్తి క్షేత్రంగా మారిపోయింది.

## శివాలయంలో దర్శించుకొన్న భక్తులు

**సూర్య తిమ్మాపూర్**



మన్నెంపల్లి గ్రామ శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం శివాలయంలో ప్రజలు మహిళలు శివ లింగానికి అభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివలయ కమిటీ చేర్మెన్ మేడి అంజయ్య, కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్ గౌడ్, మారకొండ వెంకటేశ్వర్లు, దుర్గం మధునయ్య, సాన గొండ నర్సింహా స్వామి తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 97వ డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.సుడా చైర్మన్‌తో కలిసి ప్రచారంలో సిటీ కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్,కీర్తి కుమార్, ఉప్పరి అజయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొంటున్నారు.

## అల్ఫోర్స్ ఇ-స్కూల్ విద్యార్థి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థి కూన మాణికేశ్వర్ SGF ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 బాలుర జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ అభివృద్ధికి సంస్థ ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి దేవ యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవ యజ్ఞం ఘనంగా జరిగింది. తణుకు మహేష్, బూత్కూరి సతీష్-సౌజన్య దీపిక, కర్నాటి శంకర్-సారిక, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా.ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ యజ్ఞం లో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.యజ్ఞం అంతిమ లక్ష్యం దేవతలకు తృప్తి కలిగించడమే వారిని మెప్పించడమే సాధారణంగా యజ్ఞం అనేది అగ్నివద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు,గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సూర్య కొత్తపల్లి**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని బి.ఆర్.ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్‌లు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు,యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లో తీవ్రంగా విఫలం అయ్యిందని దుయ్య బట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ‘ఖని’ లో ఇష్టానుసారంగా వేస్తున్న బోర్ వెల్స్

## -చోద్యం చూస్తున్న రెవెన్యూ, భూగర్భ జల శాఖ అధికారులు

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రాజీవ్ రహదారికి పక్కన నూతనంగా నిర్మిస్తున్న దుకాణాల యజమానులు వాల్టా చట్టానికి విరుద్ధంగా ఇష్టం వచ్చినట్లుగా బోర్ వెల్స్ వేస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడు స్తున్నారు. ఆరు సెటర్లకు గాను



ఆరు బోర్లు వేసేందుకు సంబంధించిన యజమానులు ముందుకు వస్తున్న తీరు పట్ల పలువురు గర్విస్తు న్నారు. వాస్తవంగా బోర్‌వెల్స్‌ను చాలా దగ్గరగా వేయకూడదనే ఖచ్చితమైన ప్రభుత్వ నిబంధన ఉంది. ఇలా వేయడం ద్వారా నీటి స్థాయి వేగం గా తగ్గిపోతుంది. భూగర్భ జల విభాగం సిఫార్సు ప్రకారం గృహ అవసరాల కోసంకనీసం 30 మీటర్లు అంటే 100 అడుగులు దూరం ఉండా లి. అదేవిధంగా వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల కోసం కనీసం 200 మీటర్లు దూరం ఉండాలి. అంతేకాకుండా గ్రౌండ్ వాటర్ ఆక్ట్ ప్రకారం నాలుగు అంతకంటే ఎక్కువ బోర్‌లు వేయడానికి అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ మాత్రం అధికారుల అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా బోర్ వెల్స్ వేస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఒకే చోట ఎక్కు వగా బోర్లు వేయడం ద్వారా భూగర్భంలోకి తిరిగి చేరే నీటి పరిమాణం కంటే ఎక్కువగా నీటిని తోడటం ద్వారా భూమి కుంగిపోవడం, ఉప్పునీరు చేరడం, నీటి వనరులు క్షీణించడం, భూకంపాలు వచ్చే అవకాశాలు పెరగడం తో పాటు కొన్ని సందర్భాలలో భూమి యొక్క అక్షం మారడం వంటి తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఏర్పడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ గ్రౌండ్ వాటర్ ఆక్ట్ 2020, వాల్టా ఆక్ట్ ప్రకారం ఎవరైనా వ్యక్తి అనుమతి లేకుండా బోరు తవ్విస్తే లేదా ఒకే స్థలంలో అనేక బోర్లు వేస్తే, అది చట్టవిరుద్ధ చర్య. ఇందుకుగాను అధికారులు ఆ బోర్లను బోర్ సీజ్ చేయడం లేదా మూసివేయడం జరుగు తుంది. అంతేకాకుండా జరిమానా రూ.10,000 నుండి రూ.1,00,000 వరకు విధించడం, అవసరమైతే క్రిమినల్ కేసు కూడా నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. కానీ ఇక్కడ మాత్రం రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టుగా.. చూసి చూడనట్టుగా వ్యవహరి స్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు ఇష్టాను సారంగా వేస్తున్న బోర్ వెల్స్ పట్ల దృష్టి సారించి పర్యావరణ సమస్యలు తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య, హుజురాబాద్** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో, పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఆచరించుకున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును నోముకుంటే ఎంతో మంచిదే అని భావన



హిందువులలో కలదు. ఈ నేపథ్యంలో సామూ హిక సత్యనారాయణ వ్రతాలను దేవాలయ ప్రాంగణంలో పలు జంటలు వేద పండితులు సూచించిన విధంగా సాంప్రదాయబద్ధంగా వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు సత్యనారాయణ వ్రతం యొక్క ప్రాశస్త్యాన్ని, జరుపుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, లాభాలను సోదాహం ణంగా వివరించారు. సత్యనారాయణ వ్రతం అనంతరం మహిళలు, వేద పండితులు మంగళహారతులు ఆలపిం చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతాలను ఆచరించి వారు తమ కోర్కెలను స్వామికి విన్నవించి నెరవేరా లని ప్రత్యేకంగా ప్రార్థించారు. సత్య నారాయణ వ్రతం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వేద పండితులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# కమణీయం రమణీయం శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం

## - అంగరంగ వైభవంగా గండి వెంకటేశ్వర స్వామి జాతర

## - స్వామి వారి కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న ప్రముఖులు

**సూర్య చందుర్తి** కమణియం రమణియం కోరిన కోర్కెలను తీర్చే కొండంత దేవుడు శ్రీ గండి వెంకటేశ్వర స్వామి కళ్యాణం కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. చందుర్తి మండలం రామన్నపేట గ్రామ అటవీ ప్రాంతం లో కొలువై ఉన్న గండి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవమును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట, చందుర్తి గ్రామాల గ్రామస్తుల సహకారంతో కనుల పండవగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ఆయా చితుల పవన్ కుమార్ శర్మ, శ్రవణ్ కుమార్ శర్మ లు వేదమంత్రాలచే పూజలు నిర్వహించగా రామన్నపేట గ్రామానికి చెందిన పలువురు దంపతులు పూజలు చేసి స్వామివారి కల్యాణ మును అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. కార్తీక మాసంలో కార్తీకం పౌర్ణమి రోజున జరిగే ఈ మహోత్సవానికి చందుర్తి మండల కేంద్రం తో పాటు రామన్నపేట తిమ్మాపూర్, ఆసిరెడ్డిపల్లి, నర్సింగాపూర్, మల్యాల, గ్రామాలకు చెందిన ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో



జాతర వాతావరణం ఏర్పడింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసిం హారావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు నాలుగు రోజుల నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవ విజయ వంతం చేయుటకు అహర్నిశలు కృషిచేసిన ఆలయ కమిటీ సభ్యులు దుమ్మ అంజయ్య, పోతరాజు నాగేశం, తిప్పని అజయ్ కుమార్, పోతరాజు నరేష్, పోతరాజు తిరుపతి, బొడ్డు రాజేష్, లను ఈ సందర్భంగా ఆయన అభినం దించారు.అలాగే ఈ కార్యక్రమానికి ప్రముఖులు సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు చిలక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, బైరగోని రమేష్,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, నాయకులు ఈర్లపల్లి రాజు, లింగాల మల్లయ్య, సిరికొండ మల్లయ్య, నల్మాస్ రవీందర్ రెడ్డి, మార్త గంగాధర్, రాపెల్లి గంగాధర్,ఇస్మాయిల్ పాషా, తిప్పని రాజయ్య, గుడిసె రమేస్, మొగ్‌లి రవి, రాజూరి రవీందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీమరాజు కనకరాజు, కాంగ్రెస్ నాయకులు చిలుక భూమేష్, దేవుడు మల్లేశం, తిప్పని నరసయ్య, పోతారాజు రవి, ఏఎంసి డైరెక్టర్ కత్తి శంకర్,మర్రి కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, కౌన్సిల్ మెంబర్ ఫోన్ చేట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి షిరిడి మల్లేశం, వేణుచారి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రామన్నపేట గ్రామస్తుల సహకారంతో ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులలో రోడ్ల వెంట తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు జరిపేలా చర్యలు చేపట్టాలి అని అన్నారు. మొంథా తుఫాన్, అకాల వర్షాల కారణంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులందరూ కన్నీళ్ళ పర్యంతం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నాడే తప్ప ఇంత వరకు రైతులకు ఎలాంటి సాయం అందిం చకపోవడం దుర్మార్గం అని అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం అవుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మంత్రులు... పదవుల కోసం పాకులాడుతు న్నారని అన్నారు. హుజురాబాద్ తో పాటు అనేక జిల్లాల్లో లక్షలాది ఎకరాలలో వరి, పత్తి, పంటచేలు నష్టం జరిగిన అధికారులు ఇప్పటి వరకు ఈ రైతుకు సాయం చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని అన్నారు. రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని, అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వానికి మనసు రావడం లేదని మండిపడ్డారు. తక్షణసాయంగా వరికి ఎకరానికి రూ. 25,000 ప్రభుత్వం ప్రకటించి నష్టపోయిన రైతులందరిని ఆదుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాలను, మార్కెట్ యార్డు లలో ఉన్న ధాన్యాలను, రోడ్ల వెంట ఆరబోసుకున్న ధాన్యాలను ఎలాంటి కండిషన్లు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉన్న పరిస్థితులపై, అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం రాశులను, జరిగిన పంట నష్టాన్ని సంబంధిత శాఖ అధికారులతో సర్వే జరిపించి రైతులకు న్యాయం చేయాలని, తక్షణ సహాయ చర్యలు వెంటనే అందించాలని ఆయన కోరారు. తడిసిన ధాన్యాలను, రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా, ఎలాంటి నిబం ధనలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని ఆయన అన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

# కొండగట్టు గిరి ప్రదక్షిణకు అపూర్వ స్పందన..

## - కార్తీకపౌర్ణమి సందర్బంగా వేలాదిమంది పాల్గొన్న భక్తులు.

**సూర్య మల్యాల** ప్రతి పౌర్ణమికి కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహిస్తుండగా కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని బుధవారం గిరిప్రదక్షిణలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లానుండే కాకుండా హైదరాబాద్ నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా గిరి ప్రదక్షిణకు అపూర్వస్పందన లభించింది.మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం చేసుకుంటే కోరినకోర్కెలు తిరుతా యని భక్తుల నమ్మకం.బుధవారం జరిగిన ప్రదక్షిణను హైదరాబాద్ లోని చిలుకూరి బాలాజీ టెంపుల్ పూజారి ప్రారంభించి ప్రవచనం చేశారు.కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తోనే భక్తుల గిరిప్రదక్షిణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగు తుందన్నారు.కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, వేముల కేశవరెడ్డి, ఎన్. ఉమా, కే.దివ్య,బి. రాజు, కే. పద్మ, గంద్ర మల్లారెడ్డి,సంకిటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

## - మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య మంథని**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగిందని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారం తో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు



ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. హమాలి సమస్య అయినా, ఇతర సమస్య అయినా ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘ సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిఫెస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారం లోకి రావడం తోనే సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందని తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు సన్న వడ్లు క్వింటాల్ కు రూ.500 బోనస్ పొందాలని కోరారు. రైతులు సుభిక్షంగా ఉండాలని తపన పడే నాయకుడు మన శ్రీధర్ బాబు అని అన్నారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గద్దం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్వవేన మోహన్, ఆర్ల నాగరాజు, మార్కెట్ కమిటీ సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తో పాటు పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధైర్యపడొద్దు ప్రతి వరి ధాన్యంగింజను కొనుగోలు చేస్తాం..

### - కొనుగోలు సెంటర్లను పరిశీలించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి..

**సూర్య కరీంనగర్ / సైదాపూర్**

విశాల సహకార పరపతి సంఘం సైదాపూర్ ఆధ్వర్యంలోని దుద్దెనపల్లి, వెంకటేశ్వర్లపల్లి, గూడెం, పెరుకపల్లి,శివరాంపల్లి, సర్వాయిపేట ,ఘనపూర్, రాయికల్,బొమ్మకల్ వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఆకాల వర్షాలు కురిసిన నందున ప్రతి వరి వరి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని రైతులు ఆధారపడవద్దని రైతులకు భరోసా ఇచ్చి తేమ శాతం కచ్చితంగా పాటించాలని రైతులకు సూచించినట్లు సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.ఎ రైస్ మిల్లు వద్ద వద్ద కోతల లేకుండా వరి ధాన్యాన్ని దించుకోవాలి అని జిల్లా కలెక్టర్ మిల్లు యాజమాన్యలకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఎక్కువ తేమ శాతం ఉన్న వాహనము తిరిగి సెంటర్ కు పంపాలి అట్టి వాహనను డి ఎస్ ఓ నివేదిక ప్రకారం సెంటర్ ఇంచార్జీ,రూట్ ఇంచార్జీలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారికి సూచించినట్లు తెలిపారు.తేమ శాతం కచ్చితంగా ఉన్న మిల్లర్లు కోతలు విధిస్తే అట్టి మిల్లుపై డిఎస్ ఓ నివేదిక ప్రకారం మిల్లుపై డిఎస్ ఓ చర్యలు తీసుకోవాలని సూచన చేసినట్లు వివరించారు.అకాల వర్షాలతో బాధలలో ఉన్న రైతులను ఆదుకోవాలనీ రైస్ మిల్లు యాజమాన్యంము చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి కోరారు.

## సాఫ్ట్ బాల్ పోటీలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ 2025-26 ప్రారంభ కార్యక్రమానికి నవంబర్ 7వ తేదీ నుండి 9వరకు గీతా విద్యాలయం మైదానం లో జరిగే పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కు జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చన్ను వెంకటేష్,యూత్ నాయకులు యం ఏ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి

### - ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి....

**సూర్య కరీంనగర్**

సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద్ సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్ ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా , భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా ఆయనను చూస్తారని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి , సుధాకర్ జి , బాల రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి కార్యవర్గం ఎన్నిక.

### - అధ్యక్షుడిగా సిహెచ్ సత్యనారాయణ

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల ఆర్ఎంపీ పి.ఎం.పి నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ సంఘ భవనంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సిహెచ్ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా రామ్ రెడ్డి, మల్లేశం,కార్యదర్శిగా సంజీవ్, సహాయ కార్యదర్శులుగా షాదుల్, దేవయ్య, కోశాధికారిగా రమేష్, సలహాదారులుగా కరుణాకర్ దేమయ్య లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం.

### - యూసఫ్ గూడలో కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం.

### - ఠాగూర్ నరేందర్ సింగ్ ఆధ్వర్యంలో.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,మాజీ ఎంపీటీసీ సుష్మా ఠాకూర్ లు బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి యూసఫ్ గూడ డివిజన్ లో గడపగడపకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇన్చార్జిగా ఉన్న హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీకి అక్కడి ఓటర్లు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, బిఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు, అక్కడి ఓటర్ల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని,ఓటర్లు ధైర్యంగా ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించినట్లు చెప్పారు.ఈ ప్రచారంలో చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, నవాబుపేట మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఠాకూర్ సుష్మ, యువజన సంఘం జిల్లా నాయకులు ఠాకూర్ దిలీప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు..

**సూర్య మల్యాల**



ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండల కేంద్రం రైతు వేదికల్లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 146 మందికి లబ్ధిదారులకు రూ.3758000 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో మల్యాల వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,పాక్స్ ఛైర్మన్ రామలింగ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మా లక్ష్మరెడ్డి, దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి ,మాజీ సర్పంచ్ లు జంగిలి హన్మంతు గంగాధర్,బండి రవి గౌడ్ , రాజిరెడ్డి నాయకులు నక్క అనిల్, ముత్యాల నరసింహా రెడ్డి గుర్రం వెంకన్న గౌడ్ , చంద్రయ్య గంగారెడ్డి, నులుగొండ సురేష్, కనకట్ల జలంధర్, ముదాం శ్రీను,రమేష్ మరాఠీ లక్ష్మి నారాయణ, దిండు ప్రవీణ్, కుమార్యంకర్ గౌడ్, నరేష్ మహిపాల్ రావు,నరసింహా రెడ్డి పొన్నం మల్లేశం, గుగ్గిళ్ల తిరుపతి,నల్ల తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ కిషన్ రెడ్డి సతీష్ రెడ్డి వొలిమొహమాద్,కోరే రెడ్డి , గుర్రం శ్రీకాంత్ భక్కిసెట్టి శ్రీనివాస్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం, వనభోజన కార్యక్రమం

**సూర్య సెంటినరీ కాలనీ**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం, షిరిడి సాయి బాబా ఆలయ పరిధిలోని ఉసిరి వనంలో గోవర్ధనగిరి శ్యామ్ సుందరాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక సత్య నారాయణ వ్రతం, సామూహిక భోజన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కార్తిక మాసంలో వనభోజనాలు ఆచరించడం పౌరాణికంగా ఎంతో పుణ్యప్రద మని, ఉసిరి వనంలో భోజనం చేయడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత, ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భక్తుల మధ్య ఐక్యత, సామూహిక, సహకార భావం పెంపొందించడమే కాకుండా సాంప్రదాయ సంస్కృతుల పరిరక్షణకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో వ్రత పూజలు నిర్వ హించారు. నిర్వాహకులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులకు, ఆలయ సిబ్బందికి, స్వచ్ఛంద సేవకులకు ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం నరేంద్ర అలివేణి- సుధాకరరావు, ఆలయ అధ్యక్షుడు వనం రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ముస్త్యాల శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, శ్రీధర్, తులసిరాం గౌడ్ ,భాస్కర్ పాల్గొన్నారు.



### త్వరలో జగిత్యాలలో

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ

**- అరుదైన వ్యాధి బాధితులకు ప్రభుత్వం అండ - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**
**- పలువురు బాధితులకు 10 లక్షల 25వేల రూపాయల ఎల్ఓసి అందజేత**

సూర్య జగిత్యాల



త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి భూమి పూజ చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నలుగురు బాధితులకు ఎల్ఓసి చెక్కులను అందజేశారు. జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన పల్లపు సాత్విక్ హార్మోన్ డెఫిషియన్సీతో బాధపడుతూ ఉండగా గ్రామ నాయకులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం 2లక్షల 75 వేల ఎల్ ఓ సి ని అందజేశారు, రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొదురుపాక కళావతి మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన లి2 లక్షల 50 వేల ఎల్ఓసి,జగిత్యాల పట్టణ జెండా మోహాలకి చెందిన యండి మజీద్ కూతురు మజాబాతంకిన్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన లి2 లక్షల 50 వేలులి,జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ కి చెందిన నలువల రమేష్ నరాల సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు ఆక్సిజన్ కొరత లేకుండా, ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగింది. పెద్ద సిలిండర్, ఆక్సిజన్ పైపులు మాతా శిశు క్రిటికల్ కేర్ యూనిట్‌కు అనుసంధానం చేశామని, నిరంతరం నియోజ వర్గ అభివృద్ధికి కృషి చేస్తామని, త్వరలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులకు దాదాపు టెండర్ ప్రక్రియ పూర్తిందని , రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర రాజనర్సింహ వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి భూమి పూజ చేస్తానని తెలిపారు.చాలా ఖర్చుతో కూడిన పలు వ్యాధుల తో పాటు,అరుదైన వ్యాధులతో బాధ పడుతున్న జగిత్యాల కు చెందిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఒక డాక్టర్‌గా ఉన్న తనను ఎమ్మెల్యేగా గెలిపించిన జగిత్యాల నియోజకవర్గానికి గతంలో ఎప్పుడూ లేని విధం గా కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. గత 2023 కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఆయన్ను కలవగా కోట్ల రూపాయల పాత బకాయిలు విడుదల చేశారన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విదంగా కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, తోట మల్లికార్జున్,ఖాజిం అలీ, సయ్యద్ గౌస్,మల్లేష్, రవి,సత్తిరెడ్డి,రామకృష్ణ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకు దెరువుకోసం వెళ్ళి... బలైపోయిన రాయికల్ వాసి

**- సౌదీ దేశంలో రోడ్డు ప్రమాదంలో మృతి - కన్నీరు మున్నీరై విలపిస్తున్న కుటుంబ సభ్యులు**
**- మృత దేహం త్వరగా స్వగ్రామం చేరేలా చూడాలని ప్రభుత్వానికి వినతి**

సూర్య,రాయికల్

ఉన్న ఊరిని,కన్నా తల్లిదండ్రులను,కట్టుకున్న ఆలీని,కనిపెంచిన పిల్లలను వదిలి.. పొట్టకూటి కోసం, బ్రతుకు దెరువు కోసం గల్ఫ్ బాట పట్టిన వ్యక్తిని,విధి వంచించి రోడ్డు ప్రమాద రూపంలో కబళించింది.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్న విషాద సంఘటన రాయికల్ పట్టణంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యుల, స్థానికుల వివరాల ప్రకారం రాయికల్ పట్టణం లోని భీమన్న వాడలో నివాసం ఉంటున్న సుతారి ధర్మయ్య అలియాస్ తోట ధర్మయ్య (49)అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం గత 10 ఏళ్లుగా గల్ఫ్ బాట పట్టి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా గత కొన్ని నెలలుగా సౌదీ దేశంలో చాలి చాలని జీతంతో ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు.ఈనెల 4 మంగళవారం రాత్రి పని ముగించుకుని తన ఉండే రూముకి వస్తుం డగా,సౌదీ లోని జెడ్డా ప్రాంత వద్ద రోడ్డు దాటు తుండగా రోడ్డు ప్రమాదానికి గురికావడం జరిగిందనీ,ఇట్టి ప్రమాదంలో దుర దృష్టవశాత్తు ధర్మయ్య ప్రాణాలు కోల్పోవడం జరిగిందనీ అక్కడ తోటి పని చేసేవారు,స్నేహితుల ద్వారా రాయికల్‌లో ఉన్న కుటుంబ సభ్యులకు తెలపడం తో, వారు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు.కాగా మృతునికి భార్య,కొడుకు,బిడ్డ ఉన్నారు.ఏళ్ల తర బడి నుండి చాలి చాలని జీతంతో కుటుంబం వెళ్లదీస్తూ,బిడ్డకు వివాహం చేశాడు.కొడుకు సైతం కుటుంబ పోషణ కోసం,ఉపాధి నిమిత్తం ఇటీవలే గల్ఫ్ దేశం వెళ్ళాడు.మృతుడు కష్టపడి పనిచేసి ఈ మధ్యనే చిన్న ఇల్లు నిర్మించుకున్నా డు. మరో రెండు రోజుల్లో గృహ ప్రవేశం చేసు కోవడానికి కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసుకునగా,ఇంతలోనే ఈ విషాద సంఘటన జరగడం తో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు అందరిని కలసి వేశాయి.మృత దేహం త్వరగా స్వగ్రామం చేరేలా, ప్రభుత్వం కృషి చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

## సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి... బోరింగులు వేయాలి...

**- సూర్య కథనానికి ఐఎఫ్టీయూ నాయకుడు వెంకన్న స్పందన**
**- జిఎంకు వినతిపత్రం**

సూర్య, సెంటినరీ కాలనీ



సెంటినరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని, బోరింగులు వేయాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. ఇటీవల సులబ్ కాంప్లెక్స్ కూల్చేశారు...బోరింగ్‌లు తొలగించేశారు అనే సూర్య కథనానికి ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న స్పందించారు. సులభ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు లేక ప్రయాణికులు, వ్యాపారస్తులు నానా ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మించాలని కోరారు. ఈ ప్రాంతంలో గతంలో సింగరేణి యాజమాన్యం సి.ఎస్.ఆర్ నిధులతో సులబ్ కాంప్లెక్స్ నిర్మించారని, గత సంవత్సరం ఆర్ అండ్ బి రోడ్ వెడల్పు చేయడంతో సులబ్ కాంప్లెక్స్ ను కూలగొట్టారని తెలిపారు. దీంతో ఈ ప్రాంతంలో వ్యాపారస్తులకు, ప్రయాణికులకు నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో ఉన్న బోరింగ్‌లు కాస్త రోడ్డు వెడల్పులో లేకుండా పోయాయని, కనీసం తాగడానికి నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. కావున వెంటనే సీఎస్ఆర్ నిధులతో సులబ్ కాంప్లెక్స్ నిర్మించి, బోరింగులు వేయాలని జిఎం నరేంద్ర సుధాకరరావును కోరారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- శివాలయాలకు పోటెత్తిన భక్తజనం**

సూర్య, గంభీరావుపేట

కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా శివాలయాలు శివనామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి.మండల కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి బ్రహ్మసూత్రం కలిగిన శివాలయానికి భక్తులు పోటేత్తారు. శివాలయానికి ఉదయం నుండి భక్తులు చేరుకొని అభిషేకాలు దిపారాదనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామ స్మరణతో శివాలయం మార్మోగింది.



## సాయిబాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల సాయిబాబా దేవాలయంలో సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పండితులు శివశంకర్ శర్మ సమక్షంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.భక్తులు ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపుకున్నారు.మహిళలు కార్తీక దీపాలను ఉసిరి చెట్టు దగ్గర పెట్టి తమ కుటుంబాలను పిల్లలను చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయప్ప ట్రస్ట్ నిర్వాహకులు భరత్ రెడ్డి,మైపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్,నీరటి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,గ్రామ నాయకులు నేరెళ్ల లక్ష్మయ్య, చంద్రకంటి రవీందర్,బొమ్మెన ముత్తన్న,వంగరాజు, చౌడారపు లడ్డు, ప్రతాపరెడ్డి, అనుపురం లింబాద్రిగౌడ్, తమ్మిట నరేష్,కాటిపెల్లి నారాయణరెడ్డి,కటికే రాజేశం, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

## నవీన్ యాదవ్ గెలుపు కోసం మండల నాయకుల ప్రచారం

సూర్య - కథలాపూర్



జుబ్లిహిల్స్‌ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్,వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని జుబ్లి హిల్స్‌లోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిచినప్పటి నుండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుండని, తెల్ల రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. జుబ్లీహిల్స్నియోజక వర్గ ఓటర్లు బడుగు బలహీనవర్గాల అభ్యర్ధి నవీన్ యాదవ్ వైపే చూస్తున్నారని, ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైర దేవ్ యాదవ్, అల్లకొండ లింగం గౌడ్, పిడుగు తిరుపతి రెడ్డి, హరిఫ్,ఇర్ఫాన్, ఆకుల నారాయణ ఉన్నారు.

## రోడ్ల మరమ్మతులు, విస్తరణ, పనులను వెంటనే చేపట్టాలి

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక చొరవ చూపాలి**
**- బి.ఏస్.పి మండల అధ్యక్షుడు అమర్**

సూర్య, ఇల్లంతకుంట

మండలంలో వున్న రోడ్ల, విస్తరణ, మరమ్మత్తుల పనులను తక్షణమే నిర్మాణం చేపట్టాలని,సంబంధిత అధికారులను, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ చూపాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అమర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశములో అమర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని రోడ్లను మరమ్మతులు,విస్తరణ పనులను వెంటనే సంబంధిత అధికారులు వెంటనే ప్రారంభించాలని కోరారు.రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించే సూచికలను అన్నీ దిశల్లో ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్లు బాగులేక పోవడం తో గత కొద్ది రోజుల క్రితం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటన లు చూశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.ఈ విషయంలో యువతతో పాటు అన్ని సంఘాలు స్పందించాలని కోరారు.

## ఆలయాల్లో కార్తీక శోభ...

సూర్య-పెద్దపల్లి రూరల్



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయాలకు కార్తీక శోభ సంతరించుకుంది. వివిధ ఆలయాల్లో, కార్తీక మాస దీపోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశ్వర ఆలయంలో మహిళలు సామూహికంగా దీపోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# 151వ ఎన్నీల ముచ్చట్లు - సాహిత్య సమాలోచన

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రచయితల వేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే "ఎన్నీల ముచ్చట్లు" సాహిత్య కార్యక్రమం బుధవారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ తులసి నగర్‌లోని తోట నిర్మలారాణి నివాసంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవయిత్రి తోట నిర్మలారాణి ఆతిథ్యమివ్వగా, ఈనెల ప్రత్యేక కార్యక్రమంగా కవి రహీముద్దీన్ కవిత్వ సంపుటి "కలల రంగు" పరిచయం జరిగింది. పుస్తక పరిచయ కర్తలు పెనుగొండ బసవేశ్వర్, తోట నిర్మలారాణి. పరిచయంలో "కలల రంగు" కవిత్వంలోని సమాజ సున్నితత, మత వివక్ష, అణచివేత, రైతు జీవన పోరాటాలు, నగరీకరణ ప్రభావం, శ్రమ జీవుల సౌందర్యం, తిరుగుబాటు, వాక్య నిర్మాణ ఘర్షణలు, కవితలలో మార్పు స్ఫూర్తి అంశాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, కవి-రచయిత పొన్నం రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రతి నెలా సాహిత్య చర్చలు, కవితా వేదికలు జరుగుతున్న తీరు చూస్తే తెలంగాణ సాహిత్య సంప్రదాయానికి ఇది నిజమైన కొనసాగింపు అని చెప్పాలి. ప్రతి కవి, రచయిత తన సృజన ద్వారా సమాజాన్ని మెరుగుపరచగల శక్తి కలిగి ఉంటారని, ఆ శక్తిని సమాజ సేవకు వినియోగించడం సాహిత్యానికి ఇచ్చే గొప్ప గౌరవం అని అన్నారు. ఈ తరహా సాహిత్య వేదికలు రహీ ముద్దీన్ లాంటి సృజనకారులను గౌరవించడం ద్వారా, యువతలో సాహిత్యాసక్తిని పెంపొందిస్తాయి. ఆయన్ను అభినందిస్తూ, ఆయన కలం మరిన్ని ప్రేరణాత్మక రచనలను అందించాలని ఆకాంక్షిస్తున్నాను అనిమాట్లాడారు. ఈ సందర్భంగా తెరవే పూర్వ అధ్యక్షులు గాజోజు నాగభూషణం, తెరవే కరీంనగర్ కార్యదర్శి దామరకుంట శంకరయ్య, పుప్పాల శ్రీరాం, కందుకూరి అంజయ్య, కూకట్ల తిరుపతి, మెరుగు ప్రవీణ్, కళ్లెం లక్ష్మణ్, బొల్లం బాలకృష్ణ, వాసాల వరప్రసాద్, ఇటిక్యాల రాము, విలాసాగరం రవీందర్, మమత వేణు, గుండు రమణయ్య నసీరుద్దీన్, నేరువట్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, సాహిత్య చర్చలు, కవిత్వ వచనాలు ఆసక్తికరంగా జరిగాయి.

# గంజాయి నిందితుడిని పట్టుకున్న పోలీసులు.

## - అడ్డుకున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు, రిమాండ్ కు తరలింపు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన దొంతి సాయి అనే గంజాయి నిందితుడిని పట్టుకునీ రిమాండ్‌కు తరలించినట్లు, అలాగే అట్టి వ్యక్తిని అడ్డుకున్న మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సాయి పై రాయికల్, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ యందు గంజాయి కేసులు నమోదు అయ్యాయని, అతను గత కొంత కాలంగా పోలిస్ వారికి దొరకకుండా తిరుగుతున్నాడనీ, అతని ఆచూకీ గురించి రాయికల్ ఎస్ ఐ ఆదేశాల మేరకు పోలిష్ సిబ్బంది వెతుకుతుండగా ఈనెల 5న ఉదయం 8గంటల సమయంలో దొంతి సాయి రాయికల్ బస్టాండ్ సమీపంలో ఒక టిఫిన్ సెంటర్ లో టిఫిన్ చేయడానికి వెళ్ళగా, అదే సమయంలో అక్కడికి రాయికల్ కానిస్టేబుల్ అయిన వెంకటేష్ అక్కడికి వచ్చి దొంతి సాయినీ గుర్తు పట్టాడని, సాయి అక్కడినుండి పారిపోయే ప్రయత్నం చేయగా, కానిస్టేబుల్ నిందితుడైన సాయిని అక్కడే పట్టుకొని, అతని యొక్క బండిని అతన్నే నడపమని అతను వెనుక కానిస్టేబుల్ వెంకటేష్ కూర్చోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళమని చెప్పగా, సాయి బండిని నడుపుతూ వచ్చి తన మీద కేసు అయింది జైలుకు పంపుతారని భావించి, ఎలాగైనా ఆ కానిస్టేబుల్ ని ఏదో ఒకటి చేసి, తప్పించుకోవాలని బండి రాయికల్ లోని శివాజీ విగ్రహం దాటగానే, బండిని అధిక వేగంతో నడుపుతూ కానిస్టేబుల్ ని కింద పడవేసి పారిపోదామనే ఉద్దేశంతో బండిని వేగంగా నడుపుతూ పోలీస్ స్టేషన్ వచ్చిన కూడా ఆపకుండా వేగంగా బండిని నడుపుతూ కుమ్మరిపల్లి లోపలికి వెళ్ళే దారిలో బండి కిందపడవేయగా కానిస్టేబుల్ కాళ్ళకు, చేతులకు గాయాలు అయ్యాయనీ ఆయన తెలిపారు. అయిననూ కానిస్టేబుల్ వెంకటేష్ మళ్ళీ దొంతి సాయిని పట్టుకోగా, అతను కానిస్టేబుల్ నుండి పారిపోయేందుకు చేతిని కొరకగా అతని చేతికి రక్త గాయం అయినదనీ, అంతలోనే రాయికల్ కానిస్టేబుళ్లు ఏం. లింగ రెడ్డి, సి. హెచ్. భుజంగరావ్ అక్కడికి రాగా, అదే సమయంలో దొంతి సాయి నాన్న దొంతి మురళి, దొంతి సాయి కి వరుసకు అన్న అయిన దొంతి నాగరాజు లు అక్కడికి వచ్చి మా వాన్ని ఎలా పట్టుకపోతావు అంటూ అడ్డువచ్చి కానిస్టేబుల్ తో గొడవకు దిగి దొంతి సాయినీ తీసుకవేళ్ళే ప్రయత్నం చేసే క్రమంలో అక్కడికి వచ్చిన కానిస్టేబుల్ లు వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారని, ఇట్టి సంఘటనపై కానిస్టేబుల్ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పై ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించడం జరుగుతుందని రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, విధులకు ఆటంకం కలిగించే వారు, నిందితులకు సహకరించే వారిని కూడా వదిలేది లేదని చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో తప్పా తాలు పేరుతో దోపిడీ

## - మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**సూర్య పెగడపల్లి**



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి కొనుగోలు విషయంలో తప్ప తాలు పేరుతో రైతులను దోపిడీ చేసిందని పెగడపల్లి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల వ్యవసాయ మార్కెట్లో బుధవారం వరి కొనుగోలును మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల నుండి మండలంలో ఉన్న ఐకెపి, ఫ్యాక్స్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తూ ధాన్యాన్ని మిల్లర్లకు పంపిస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి తప్ప తాలు పేరుతో ఐదు కిలోల నుంచి పది కిలోల వరకు కటింగ్ చేస్తూ రైతుల శ్రమను దోచుకుని తమ ఖజాన నింపుకొని, రైతుల క్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులకు భరోసా ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు, మా మంత్రి లక్ష్మణ్ కుమార్ పై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తూ, ప్రతినిత్యం నాయకులకు అధికారులకు ఫోన్లో సమాచారం తెలుసుకొని రైతులకు ఇబ్బంది కలుగకుండా కొనుగోలు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు సేకరిస్తామని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని, ప్రజలే వారికి గుణపాఠం చెప్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వోరగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురుకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు చెట్ల కిషన్, విజయభాస్కర్, ఎలగొండ కృష్ణ హరి తడగొండ రాజు, పూసాల తిరుపతి, బొడ్డు రమేష్ ముంజ మహేష్ గౌడ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కోటిలింగాల దేవాలయంలో పోటెత్తిన భక్తులు,

## - శివనామస్మరణతో మారుమోగిన ఆలయం ప్రాంగణం,

**ఎండపల్లి/వెల్గటూర్, సూర్య**



ఉమ్మడి మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఆలయాల్లో శోభ సంతరించుకుంది. శైవ క్షేత్రాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో ప్రసిద్ధిగాంచిన కోటేశ్వర స్వామి దేవాలయంలో రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు. మంజుల దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, పలు దేవాలయాల్లో రంగురంగుల కాంతులతో అలంకరించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణతో భక్తులను ఆకట్టుకున్నాయి, స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు క్యూలో బారులు తీరారు. స్వామివారికి వేద పండితులు విశేష అభిషేక పూజలు చేశారు. ఆలయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారు



# బీసీలకు అన్యాయం జరిగితే ప్రాణ త్యాగానికైనా సిద్ధం

## - మండల అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

బీసీలకు రిజర్వేషన్ లో అన్యాయం జరిగితే ప్రాణ త్యాగానికైన సిద్ధమని బీసీ సంఘం మండల అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారంతో ఐదు రోజుల రిలే నిరాహార దీక్ష ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం బీసీ సంఘ అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని రిలే నిరాహార దీక్షకు పార్టీలకు అతీతంగా సహకరించిన బీసీ నాయకులకు కుల సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. బిసి రిజర్వేషన్ 60% ఉన్నప్పటికీ 42% ఇస్తామని ఇవ్వకుండా, బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, మా రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటం ఆగదన్నారు. ఈరోజు చేపట్టిన కార్యక్రమం కేవలం ఆరంభం మాత్రమే మును ముందు జరగబోయే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని, ఎవరైతే బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారో, రాబోయే రోజుల్లో వారికి సరైన రీతిలో గుణపాఠం చెప్తామని, బీసీలమంతా ఒకటై కొట్లాడి విద్య వైద్యం ఉద్యోగం స్థానిక స్థలాల్లో మన వాటా మనకొచ్చేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గర్వంద శేఖర్ గౌడ్, ఉప్పు రవి, బండారి బీరయ్య ముల్క రాజేశం చిందం తిరుపతి, పుల్కం జలపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగల శ్రీనివాస్, బుర్ర రాములు గౌడ్, సురకంటి సత్తిరెడ్డి ఆకుల విష్ణు, కడారి తిరుపతి, ఎలగొండ కృష్ణ హరి పూసాల తిరుపతి, తడగొండ రాజు చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్, బొడ్డు రమేష్, కుంచె రాజేందర్ బిజెపి నాయకులు కొత్తూరి బాబు, పెద్ది బీరయ్య, గురిజల రాజిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు కాసెట్టి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కారిడార్ రోడ్డు సరిగ్గా లేక ఇద్దరు కార్మికులు మృతి

## -ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు ఆరోపణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కారిడార్ రోడ్డు సరిగ్గా లేక ఇద్దరు కార్మికులు మృతి చెందారని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు ఆరోపించారు. సెంటినరీ కాలనీ నుంచి గోదావరిఖని వెళ్లే రహదారిలోని జేఎన్టీయూ కళాశాల సమీపంలో ఈ నెల 02 వ తేదీన ఓసీపీ-1 సిహెచ్ పి లో పనిచేసే అంకటి సంతోష్ మృతి చెందిన సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇద్దరు కార్మికులు మరణించారని హెచ్చరించడం జరిగిందని, దీని ప్రభావం వల్లనే వెంటనే రోడ్డు మరమ్మత్తులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్న దేశాయ్ కంపెనీ యాజమాన్యం

**- దేశాయ్ కంపెనీ యాజమాన్యం ఆర్థిక దోపిడీ పై పోస్టర్ ఆవిష్కరణ -కార్మికుల వద్ద నుంచి 1000 బీడీలకు రూ.10 దోపిడీ**

**- బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం. సత్తెక్క**

**సూర్య కమ్మర్ పల్లి**

దేశాయ్ బ్రదర్స్ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీ కార్మికులను నిలువు దోపిడి చేస్తుందని,బీడీ కార్మికుల వద్ద నుంచి 1000 బీడీలకు రూ.10 అక్రమంగా దోచుకుంటున్నారని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం. సత్తెక్క పేర్కొన్నారు. బుధవారం కమ్మర్ పల్లి మండలం లోని చౌట్ పల్లి బ్రాంచ్ వద్ద దేశాయ్ బ్రదర్స్ కంపెనీ యాజమాన్యం చేస్తున్న ఆర్థిక దోపిడి పై పోరా టం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశాయ్ బ్రదర్స్ కంపెనీ యాజమా



న్యం పరిధిలో సుమారు 70 వేల మంది బీడీలు చుట్టే కార్మికులు పనిచేస్తున్నారనీ అన్నారు. బీడీ కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేసి చేసుకు న్న అగ్రిమెంట్లను ఉల్లంఘిస్తూ బీడీ కార్మికుల నుంచి 1000 బీడీలకు రూ.10 చొప్పున మజూరు తక్కువ ఇస్తూ వందల కోట్ల రూపాయల్ని ఆర్జిస్తున్నారనీ ఆరోపించారు. నాసిరకం తిను బండారాలను కార్మికులకు బలవంతంగా అంటగట్టి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. దేశాయ్ బ్రదర్స్ కంపెనీ యాజ మాన్యం దోపిడీని ప్రశ్నించే టేకేదారుల ద్వారా సభ్యత్వం రాదని వారి మరో ప్రయోజనం దెబ్బతింటుందని బీడీ కార్మికులకు వందల కోట్ల రూపాయల నష్టం చేస్తూన్నారని, వెంటనే దేశాయ్ బ్రదర్స్ కంపెనీ యాజమాన్యం దిగి వచ్చి పాత బకాయిలు చెల్లించాలని, నేటి నుంచి రూ.10 నిలువు దోపిడి ఆపెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పోసాని, గంగుబాయ్, మమత తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంతో పాటు రామాజీపేట, మైతాపూర్, ఇటిక్యాల,భూపతి పూర్,అల్లిపూర్ తదితర గ్రామాల్లో కార్తీక పౌర్ణమి దీపోత్సవం



రాత్రి కన్నుల పండుగగా జరిగింది.రాయికల్ పట్టణంలోని శివాలయం,అయ్యప్ప దేవాలయం, గుడికోట,రామాజీపేట రామాలయం,భూపతి పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,ఇటిక్యాల సాయిబాబా,వెంకటేశ్వర స్వామి ఆలయం, అల్లిపూర్ రాజరాజేశ్వర ఆలయం,కొత్తపేట నాగాలయం లలో ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాత్రి ఆయా ఆలయాల్లో ఓంకారం, స్వస్తిక్,



లింగాకృతి, జై శ్రీ రామ్ వంటి ఆకృతుల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**సూర్య రామడుగు/కరీంనగర్**

కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ కళాశాలలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఓంకారం రూపంలో మహిళలు విద్యార్థినిలు దీపాలను వెలిగించారు. అనంతరం తులసి చెట్టు వద్ద దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ లు సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవోపేతంగా లక్ష్మీ నృసింహ స్వామి కల్యాణం

**పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణం బుధవారం వైభవోపేతంగా జరిపించారు. ఉత్సవ విగ్రహాలను అలంకరించి స్వామి వారి కల్యాణం మంగళ వాయిద్యాలు వేదమంత్రోచ రణాల మధ్య కన్నుల పండుగగా అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, శ్రీకాంత్ చార్యులు, రామాచార్యుల సమక్షంలో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, కార్యనిర్వహణ అధికారి ముద్దసాని శంకర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, సతీష్, సురేష్, శ్రీనివాస్ , రాజమౌళి గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ...**

దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కళ్యాణం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను డిసిపి కరుణాకర్ పరిశీలించారు. ఈనెల 10న రథోత్సవం ( జాతర) జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, రూరల్ ఎస్సై మల్లేష్ తదితరులు ఉన్నారు.

### శీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహొత్సవంలో మాజీ ఎమ్మెల్యే

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ముక్కులు చెల్లించి, నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

## సింగరేణి లో భారీగా అధికారుల బదిలీలు

**సూర్య సెంటినరీ కాలనీ**











సింగరేణి సంస్థలో భారీగా అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. మైనింగ్ విభాగంలో ఎజిఎంలు బిక్కినేని సాయి రమేష్ పికె ఓసీపీ, మణుగూరు కు, ఏం.వి.నరసింహారావు ను వికె ఓసీపీ కొత్తగూడెం కు, డిజిఎంలు గంగలలితేంద్ర ప్రసాద్ మందమర్రి ఎస్ఓటు జీఎం గా, జంగేటి రాజశేఖర్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కి, మాటూరి రవీందర్ ను భూపాలపల్లి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, ప్రవీణ్ వి-ఫాటింగ్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టుకు, జి.శంకర్ ను ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, సునీల్ వర్మ ను సత్తుపల్లి కిష్టారం కు, ములుకుంట్ల తిరుపతి ని భూపాలపల్లి 1-గ్రూప్ ఏఓ గా, వి.మురళి ని కార్పొరేట్ ఆర్ అండ్ డి కి తో పాటు పలువురు అధికారులను బదిలీ చేశారు. పర్సనల్ మేనేజర్ సల్లా శ్యామ్ సుందర్ ను భూపాలపల్లి కి, కావూరి మారుతి ని బెల్లంపల్లికి, డివైపిఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్ ను మందమర్రి కి, సీనియర్ పీవో కాల్వ దేవదాసు ను కొత్తగూడెం సూపర్ బజార్ కు, ఎస్.సాధన్ ను భూపాలపల్లి ఏరియా కు, ఈఅండ్ఎం ఎస్ఈ రాపోలు కేశవరావు ను ఈఅండ్ఎం డైరెక్టర్ కార్యాలయానికి, కేశగాని వేలాద్రి ని కార్పొరేట్ 132 కెవి సబ్ స్టేషన్ కు, సాల్వాడి శ్యామ్ సుందర్ రావు ను జైపూర్ ఎస్టీపిపి ప్లాంట్ కు, పర్సనల్ విభాగంలో పలువురు అధికారులను, ఎఫ్ అండ్ ఏ లో అధికారులను, ఈఅండ్ఎం లో అధికారులను బదిలీ చేస్తూ యాజమన్యం ఉత్తర్వులు జారీ చేశారు.

## గోవులను మరియు ధర్మాన్ని రక్షించుకోవాలి

**- శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్**

**సూర్య రెంజల్**



నేటి కాలంలో గోవులను మరియు ధర్మాన్ని రక్షించుకుంటేనే హిందూ ధర్మం యొక్క గొప్పతనమని శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజు అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఒడ్డున కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని లింగాభిషేకాన్ని మరియు గోదావరి నదికి మహా హారతిని కార్యక్రమాన్ని చేపట్టారు. మల్లారం గుట్ట నుండి స్వామీజీ బయలుదేరి రెంజల్ మండల కేంద్రంలోని శివాలయంలో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గోవులను హిందూ ధర్మాన్ని రక్షించుకుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందన్నారు. పాశ్చాత సంస్కృతులను విడనాడి, దేశ సంస్కృతులను, సాంప్రదాయాలను, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాకులు, ఘాట్ కమిటీ నిర్వాకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు

**సూర్య వేల్పూర్**

రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ స్థానానికి మాగంటి గోపీనాథ్ ఎమ్మెల్యేగా కొనసాగుతూ అనారోగ్యంతో మరణించడంతో అక్కడ ఎన్నికలు అనివార్యమయ్యాయి. అయితే



అక్కడ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత, బిజెపి పార్టీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి, పోటీల్లో ఉన్నారు. అయితే వీరి గెలుపు కొరకు రాష్ట్రం నుండి ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు తరలివెళ్లి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పార్టీలో నూతనంగా చేరిన లక్కోరా సుభాష్ అలాగే కార్యకర్తలు నాయకులు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నవీన్ యాదవ్ గెలిపించాల్సిందిగా కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున నవీన్ యాదవ్ గెలుపు అనేది బలంగా ఉందని అంటున్నారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ నుండి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు కూడా తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణం తీవ్ర విషాదాన్ని నింపిన వేళ మాగంటి సునీత గెలుపు అనేది అనివార్యం అయిందని అక్కడి నుండి నాయకులు కార్యకర్తలు సమాచారం చేరవేస్తున్నారు. ఇక బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపు అనేది కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆయన గెలుపు కోసం ప్రయత్నాలు జోరుగా కొనసాగిస్తున్నట్లు వేల్పూర్ మండల బిజెపి పార్టీ నాయకులు తెలిపారు. ఏది ఏమైనా ప్రజల అభిప్రాయాలను ఫలితాలు వచ్చేవరకు ఉత్కంఠ గానే ఉంటుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు.



## కార్తిక పౌర్ణమి శోభ.. ఆలయాల్లో రద్దీ

**సూర్య పెద్దపల్లి**

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భ ంగా పెద్దపల్లి పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలా డాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైనదిగా భావించే కార్తీక మాసం లోని కార్తీక పౌర్ణమి రోజున శివుని దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.ఆలయ ప్రాంగణాలు శివనా మస్మరణతో మారుమోగాయి. భక్తుల రద్దీ దృష్ట ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.